TELUGU

# మీ కుటుంబ భాషను నిర్వహించడం

మీ కుటుంబ భాషను నిర్వహించడం అన్నది తరువాతి భాషాభివృద్ధికి పునాది రూపొందిస్తుంది. బలమైన భాషా మోడల్స్‌తో సంభాషించడం మరియు వినడం, చూడగలిగే అవకాశం వారికున్నప్పుడు మీ చిన్నారి సులభంగా బహుళ భాషలను నేర్చుకోగలుగుతారు.

విక్టోరియన్ తొలి సంవత్సరాల అభ్యాసం మరియు అభివృద్ధి చట్రం *(Victorian Early Years Learning and Development Framework)* (VEYLDF) చేత మార్గదర్శకత్వం వహించిన విక్టోరియాలో తొలి సంవత్సరాల నిపుణులు. ఈ చట్రం బహుళభాషా విధానాన్ని ఒక ఆస్తిగా గుర్తిస్తుంది మరియు చిన్నారులు వారి కుటుంబ భాష[లు] కొనసాగించడానికి, అదనపు భాషగా ఇంగ్లీష్‌ను నేర్చుకోవడానికి, మరియు తొలి సంవత్సరాల విద్య మరియు శ్రద్ధ కార్యక్రమాలకు (VEYLDF, 2016) హాజరవుతూనే ఇంగ్లీష్ కాకుండా భాషాలు నేర్చుకోవాలనే ఆకాంక్షను బలపరుస్తూ మద్దతిస్తుంది.

మీ చిన్నారి వారి కుటుంబ భాష[లు] అభివృద్ధిని కొనసాగించడం మరియు నిర్వహించడంలో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి:

- మీ చిన్నారులు మీ కుటుంబ భాషను ఉపయోగించడం ద్వారా వారి మేధో సౌలభ్యం మరియు అభివృద్ధిని విస్తరించగలరు.
- మీ కుటుంబ భాష[లు] నిర్వహించడం అన్నది కుటుంబ సంబంధాలు, సంబంధాలను ఏర్పాటు చేసుకోవడం మరియు ఇది నాది అన్న భావనకు అత్యవసరంగా ఉంటుంది.
- కుటుంబ బాష[లు] మీ చిన్నారి ఆస్థిత్వం, సంస్కృతి, శ్రేయస్సుతో విడదీయరానివిగా ఉంటాయి.
- మీ కుటుంబ భాష[లు] ప్రభావం ఇంగ్లీషు వంటి అదనపు భాషలను నేర్చుకోవడానికి మీ చిన్నారికి మద్దతిస్తుంది.

VEYLDF (2016) 'ఆస్థిత్వ నిర్మాణంలో మొదటి లేదా ఇంటి భాషల నిర్వహణ మరియు ఆర్జన ప్రాముఖ్యమైన మరియు నిరంతర పాత్ర పోషిస్తుందని' బోధకులకు వివరిస్తుంది (pg. 18). అందువలన, చిన్నారులు వారి కుటుంబ భాష[లు] అభివృద్ధిని కొనసాగించడం మరియు నిర్వహించడానికి ప్రోత్సహించడానికి మరియు మద్దతివ్వడానికి బోధకులు మరియు కుటుంబాలు సహకార భాగస్వామ్యాల కోసం అదనపు భాషగా ఇంగ్లీష్ అభివృద్ధికి మద్దతిచ్చే ఒక అత్యవసర అంశంగా ఉంటుంది.

## తొలి బాల్యం విద్య మరియు వ్రద్ధ వహించే పర్యావరణాల్లో ఒక అదనపు భాషగా ఇంగ్లీష్‌ను అభివృద్ధి చేయడం

విక్టోరియన్ తొలి బాల్య విద్య మరియు శ్రద్ధ వహించే పర్యావరణాల్లో ఇంగ్లీష్ నేర్చుకోవడానికి మీ చిన్నారికి అనేక అవకాశాలు ఉన్నాయి. 'నూతన భాషను ఆర్జించడానికి తగిన సమయం మరియు, భాషా బోధన మరియు విశిష్టమైన మోడల్స్, భాషకు బహిర్గం కావడం ద్వారా ఇంగ్లీష్ (లేదా మరో భాష) ఒక అదనపు భాషగా చిన్నారులు విజయవంతంగా నేర్చుకుంటారని' మాకు పరిశోధన చెబుతోంది (VEYLDF, 2016, pg. 22).

ఒక భాష తెలుసుకోవడంతో ఇతర భాషలు ఎలా పని చేస్తాయో తెలుసుకోవడానికి చిన్నారులకు సహాయపడుతుంది. ఒక భాషలో చిన్నారులు అభివృద్ధి చేసుకున్న నైపుణ్యాలు కొత్త భాషకు బదిలీ కాగలవు. చిన్నారులు కుటుంబ భాష ద్వారానే కొత్త భాషను, దాని నియమాలు మరియు పదజాలాన్ని తెలుసుకోగలుగుతారు. ఎప్పుడైతే మీ చిన్నారి ఇంగ్లీష భాషా ఆవరణలో మునిగిపోతారో, వారు ఇంగ్లీష్‌ను అనేక భిన్నమైన సందర్భాలలో వినగలుగుతారు. వారు ఇతర చిన్నారులతో చేరడానికి మరియు ఆడుకోవాలని కోరుకుంటారు మరియు మీ చిన్నారికి ఇంగ్లీష్ ఆచరించడానికి మరియు వినడానికి అనేక అవకాశాలను మరియు మంచి మోడల్స్‌ను బోధకులు అందిస్తారు.

చిన్నారుల పూర్వ భాషా అనుభవాలు, కొత్త భాష మరియు వారు నేర్చుకుంటున్న కొత్త వాతావరణాలకు బహిర్గతం కావడానికి తగినంత వేగంతో భాషా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. ఒకే సమయంలో చిన్నారులు అనేక భాషలను నేర్చుకుంటున్నప్పుడు, ఒక కాలవ్యవధిలో, ఒక భాష కంటే ఇతర ఎక్కువ భాషలు మాట్లాడవచ్చును. మొదట్లో చిన్నారులు మాట్లాడుతున్నప్పుడు భాషలను కలగాపులగం చేయవచ్చును. వారికి ఒక భాషలో పదం తెలియవచ్చు మరియు మరోదాంట్లో తెలియకపోవచ్చును. వారి సంభాషణా పటిమను కొనసాగించడానికి వారికి తెలిసిన పదాలను ఉపయోగిస్తారు. అనేక భాషా సందర్భాలలో చిన్నారులు వారి భాషలను ఉపయోగిస్తున్నప్పుడు సహజమైన మరియు సౌకర్యవంతమైన నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుంటారు.

## గుర్తుంచుకోండి...

కొత్త భాషలో సంభాషణా పటిమను అభివృద్ధి చేసుకోవడానికి సమయం పడుతుంది మరియు చిన్నారులు ఒక అదనపు భాషను నేర్చుకొనే ప్రక్రియ గుండా వెళుతున్నప్పుడు వారి చుట్టూ ఉన్న పెద్దల నుంచి చిన్నారులకు ఒత్తిడి లేని మద్దతు మరియు సమయం అవసరమవుతుంది.

చిన్నారులందరూ వారి కుటుంబ భాష[లు] ఉపయోగించడం మరియు నేర్చుకొనే హక్కు కలిగి ఉన్నారు (UNCRC, 1989).


**రెఫరెన్సులు**

Department of Education and Training, 2016. *Victorian Early Years Learning and Development Framework*.

UNICEF, 1989. *United Nations Convention on the Rights of the Child* (UNCRN).